
# నర సింహం కథ





పి. చంద్రశేఖర అజాద్


"అన్నా" అంటూ వచ్చి కౌగలించుకున్నాడు!

ఆ పిలుపులోని ఆర్ద్రతకు నేను కదిలిపోయాను కొన్ని దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న పెన్నిధి దొరికినప్పుడు ఎంతటి ఉద్విగ్నతకు లోనవుతారో వాడూ అదే పరిస్థితిలో ఉన్నాడు

'వాడు' అంటున్నాను నిజంగానే వాడంటే నాకంత స్వతంత్రత, ఆపేక్షా ఉన్నాయి తలచినది జరగదు జరిగేది తలవకుంటూ ఓ కవి అన్నాడు వాడ్ని చూసినప్పుడల్లా అది వాస్తవమే అనిపిస్తూంటుంది

నా భుజం తడిసిపోతోంది

వాడు నన్ను కౌగలించుకొని ఏడుస్తూండటం నాకు కొంచెం ఇబ్బందికరంగానే ఉంది అయినా సరే ఆ భావం వాడికి తెలియటం నాకిష్టం లేదు నేను వాడి భుజం తడుతూనే ఉన్నాను అనునయంగా కొంచెం సేపటికి తేరుకున్నాడు కళ్ళు తుడుచుకున్నాడు మొఖం మీద కన్నీటి చారికలు ఎబ్బెట్టుగా ఉన్నట్టు కనిపించాయి

"మొఖం కడుక్కురా" అన్నాను

"రాజీ" పిల్చాను

రాజీ నా భార్య అసలు పేరు రాజ్యం రాజ్యానికి కూడా నరసింహంతో పరిచయం ఉంది మేం వాడ్ని 'సింహం' అంటుంటాం నిజానికి సింహం ఈ రోజు ఇలా వచ్చి కలవగలడని నేను భావించలేదు

"ఏమిటండి" అంటూ వచ్చింది రాజీ

'మన సింహం'' అన్నాను

' ఎప్పుడు బాబూ రావటం'' అంది

'ఇప్పుడే వస్తున్నానమ్మా సరాసరి జైలు నుండి ఇక్కడికే' నా మాటకు కూడా వంటకే కళ్లలో నీళ్లు తిరిగాయి

ఒంటి ఎవరూ రాలేదా'' అంది

' నాకెవరున్నారని వస్తారు శూన్యంలోక చూస్తూ అన్నాడు ఉలిక్కిపడ్డాను నేను

''వాస్తవానికి సింహం ఆ మాటలు నన్ను ఉద్దేశించి అన్నవి కావు వాళ్ల కుటుంబం గురించె అయినాసరె నేను గిల్టీగా ఫీలయ్యాను వాడు నన్ను ఎంతగా స్వంత అన్నలా భావిస్తుండబట్టి, పన్నెండు సంవత్సరాల జైలు జీవితం గడిపాక మొట్టమొదటి సారిగా నా దగ్గర కొస్తాడు'

సింహం గురించి నేను మరికొంత శ్రద్ధ తీసుకొని ఉండాల్సింది తనెప్పుడు విడుదల అవుతాడో ఆ వివరాలు సెకరించి, జైలు తలుపులు తెరుచుకొని వాడు విశాల ప్రపంచంలోకి అడుగుపెట్టిన మరుక్షణమే నేను సింహం కళ్ళకు కనపడితే ఆ లేత హృదయం ఎంత సంతోషపడెదో'

నిజంగానే నాది నిర్లక్ష్యం నన్ను నేనే తిట్టుకున్నాను

ఇప్పుడు సింహం గెడ్డం, మీసాల్తో, చురుకైన కళ్ళతో, విశాల ప్రపంచంలోకి చూస్తుంటే తిరిగి అదే ఫీలింగ్ వాడ్ని చూస్తుంటే విశ్వాసం ఎచ్చి నమ్మకం

'సింహం ఎప్పటికైనా సెన్సేషన్ క్రియేట్ చేస్తాడు'

అపున్ను క్రియేట్ చేశాడు

పదమూడు సంవత్సరాల క్రితం'

అప్పట్లో అందరూ సింహం చరిత్ర ముగిసిపోయిందని భావించారు నా ఆశ మాత్రం చావలేదు

నాకు తెలుసు సింహం ఎప్పటికైనా ఆ మృగం యొక్క రీవిని కాపాడుకుంటూ వస్తాడని

' నీళ్ళు ఇవ్వు అన్నాను రాజ్యంతో

రా బాబూ బాత్‌రూం ఉంది అంటూ ఆమె లోనకు నడిచింది సింహం ఇంట్లోకి వెళ్లి మొఖం కడుక్కొచ్చాక కొంత రిలీవ్‌గా కూర్చున్నాడు ఇన్ని సంవత్సరాల జైలు జీవితం యొక్క వివిధ రకాల అనుభవాలు ఆ క్షణంలో వాడ్ని వెంటాడటం లేదు

''చెప్పు సింహం ' అన్నాను వాడ్ని ఆసాంతం పరికిస్తూ

''ఇప్పుడు నాకు చాలా ఆనందంగా ఉందన్నా నా కోసం ఆరాటపడే వ్యక్తులున్నారనే ఆశ నాలో పట్టుదలను పెంచింది''

' నువ్వు విడుదలవుతున్నావని నాకు తెలియదు లేకుంటే అక్కడకే వచ్చేవాడిని సంజాయిషీ ఇస్తున్నట్లు అన్నాను

సింహం నిశ్శబ్దంగా నవ్వాడు

'నిజమే ఈ విషయం మీకు నేను రాయాల్సింది కానీ ఒక్కసారిగా మిమ్మల్ని ఆశ్చర్యంలో ముంచెత్తాలనిపించింది మరో కారణం జైలు జీవిత ప్రభావం నా మీద ఉండి ఉంటుంది ఇన్ని సంవత్సరాలు సమాజానికి దూరంగా జైల్లో ఉన్నాను తిరిగి వంటరిగానే సమాజంలోకి అడుగుపెట్టి మిమ్మల్ని వెతుక్కుంటూ రావాలని'

సింహం ఆగిపోయాడు

ఇప్పుడు వాడు చిన్ననాటి సింహం కాదు వాడు మాట్లాడుతున్న ప్రతిమాటా ఆ విషయాన్ని స్పష్టం చేస్తోంది

'జైలు జీవితం ఓ రకమైన వేదాంతాన్ని బోధిస్తుందా' అన్నాను

' కావచ్చు ఆ ఏకాంతం కొందర్ని వేదాంతులుగా చేస్తే మరికొందరిని పిచ్చివాళ్ళుగా మారుస్తుంది అన్నా నా జైలు జీవితం ఓ విచిత్రమైన అనుభవం నాకు జైల్లో అడుగు పెట్టే దాకా జీవితమంటే ఏమిటో తెలియదు జైల్లోకి వెళ్లాక తెలిసింది

ఈ సమాజంలో రెండు రకాల జీవితాలున్నాయి

ఒకటి జైలు వెలుపల మరొకటి జైలు లోపల'

''అంత దారుణమైన పరిస్థితులుంటాయా జైలు లోపల'' అన్నాను కుతూహలంగా

''మీకు తెలియనిదేముంది జైళ్ళ చరిత్రలు దేశానికి స్వాతంత్ర్యం తేవటం నుండి, మనుషుల కళ్ళు పొడవటం దాకా అన్నాడు సింహం

ఒక్కసారిగా నాకెందుకో శరీరం జలదరించింది సింహం జైలు లోపల చాలా విషయాలు నేర్చుకున్నాడని తెలుస్తూనే ఉంది బయటి జీవితం నేర్పని ఎన్నో విషయాలు అక్కడ తెలుస్తాయి కాబోలు

''నీ జైలు జీవితం గురించి ఏమైనా రాయకూడదూ'' అన్నాను

''రాస్తానన్నా తప్పకుండా రాస్తాను ఈ జైళ్ళు మారాలి ఈ జైళ్ళలో సంస్కరణలు రానిదే కనీసం మనం రాసుకున్న చట్టాలకు విలువుండదు నా ఖచ్చితమైన ఉద్దేశ్యం ప్రకారం ఈ జైళ్ళు ఎందుకు ఏర్పాటు చేశారంటే, తమ కిష్టం లేని, తమ అస్తిత్వాన్ని కుదిపి వేసే వాళ్ళని నిర్బంధించటానికి సాధారణ నేరస్థులంటారా వారి పట్ల ఓ రకంగా సమాజమే సరిగ్గా ప్రవర్తిస్తుంది- కొంత అసహ్యించుకున్నా- కొంత భయపడి'' అన్నాడు సింహం

జైళ్ళలో జరుగుతున్న నేరాల గురించి నాకు తెలుసు అయితే సింహం మాటల్లో అంతర్లీనంగా రాజకీయ అంశాలున్నట్లుగా తోచింది

''టీ తీసుకోండి ' అంది రాజీ కప్పులు అందిస్తూ

''ఏం చేయాలనుకుంటున్నావ్?'' అన్నాను

రాజీ కూడా లోనకి వెళ్ళి కప్పు తెచ్చుకొని మాతో పాటే టీ తాగటం ఆరంభించింది నా ప్రశ్నకు ఆమె కూడా ఆసక్తికరంగా సింహం ఏం చెబుతాడా అని చూస్తోంది

' ఏం చేసినా ముందో పని చెయాలనుకుంటున్నాను'' అన్నాడు

ఈ సారి నేనూ కుతూహలంగా చూశాను

రామయ్యగారి కుటుంబానికి సహాయం

## మార్పులేని వినోద్



పెండ్లి అయిం తర్వాత వినోద్‌లో మార్పు వస్తుందనుకున్నారు కాని అతని వ్యవహారం షరా మామూలేనట. హనీమూన్ నుంచి తిరిగి వచ్చినా నిర్మాతలు యితని కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. సత్తిశౌరి, రమేష్‌సిప్పీలు ఆర్థికంగా కూడా వినోద్‌వల్ల దెబ్బతిన్నారట. వినోద్ వ్యవహారం వాళ్లకు విసుగు పుట్టిస్తోంది. మరి తమ సినిమాల్లోంచి వినోద్‌ను తొలగించేస్తారేమో!

చేయాలి అప్పుడాయనకు చిన్నపిల్లలు వారెలా ఉన్నారో, ఎక్కడున్నారో కూడా తెలియదు వారి గురించి తెలుసుకోవటం నా మొదటి పని రెండవ పని నా వాటా నేను పంచుకోవటం. నా వాటాకు వచ్చిన డబ్బుతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి వాళ్ళ అమ్మాయిల పెళ్ళిళ్ళు చేయాలి ఆ తర్వాత నా గురించి ఆలోచిస్తాను సంటరితనం నాకు అలవాటయింది నా కోసం నేను జీవించదల్చుకోలేదు– అన్నాడు సింహం

"అంటే పెళ్ళి చేసుకోవా?" అంది రాజీ

"పెళ్ళా?" అని చిన్నగా నవ్వాడు

'ఏమో! నన్ను నిజంగా అర్థం చేసుకుని, అవసరం కోసం కాకుండా నాతో కలసి నడవటానికి ఏ ఆడపిల్లయినా సిద్ధపడితే ఆలోచిస్తాను" అన్నాడు

"నీ ఆస్తి విషయంలో గొడవలవుతాయేమో" అన్నాను. సింహం నవ్వాడు

అది గతంలో అన్నా, ఇప్పుడు నేను మామూలు మనిషిని కాదని మా అన్నలకు తెలుసు. ఓ హత్య చేసి జైలు కెళ్ళినవాడ్ని 'లైఫ్' అనుభవించిన వాడ్ని మరోసారి జైలు కెళ్ళటం అంత కష్టం కాదని వారికి తెలుసు

ఆ భయం వారికి ఉంటుందేమో!

సింహం నాకు తెలిసిన పిల్లవాడు తను ఓ హంతకుడుగా మారటమే ఆశ్చర్యకరమైన విషయమైతే, జైలు జీవితం పూర్తి చేసి మరో వ్యక్తిగా రూపొందటం మరింత ఆశ్చర్యం.

మేం మాట్లాడుతుండగానే రాజీ వంట పూర్తి చేసింది మేమందరం కలిసే భోంచేశాం నా లుంగీ ఒకటి కట్టుకొని పడుకున్నాడు వెంటనే నిద్రలోకి జారిపోయాడు కొంచెం దూరంలో స్టూల్ మీద ఉంచిన ఫ్యాన్ చప్పుడు చేస్తూ తిరుగుతూంది

సింహం నుదుటి మీద పాయలు పాయలుగా పడ్డ వెంట్రుకలు ఎగురు తున్నాయి గాలికి వాడ్నలా చూస్తుంటే నా కెందుకో నుదుటి మీద గాఢంగా చుంబించాలనిపించింది

# నర 'సింహం' కథ

సింహం హంతకుడు!

ఓ నిండు ప్రాణాన్ని నడిబజార్లో నిట్ట నిలువునా తీశాడు!

ఆ కుటుంబంలో ఆరని మంటలు రేపాడు!

నిజమే చాలా మంది సింహం లాంటివారిని ఉరి తీయాలన్నారు

అయితే

సింహం పుట్టుకతో హంతకుడా?!

కాదు!

సింహం పెరిగిన పరిస్థితులు వాడ్ని హంతకుడిగా మార్చాయి

ఇందులో వాడినేరం ఉంది నిజమే వాడ్ని ఉరి తియ్యటంతో 'రాఘవయ్య'గారి కుటుంబ సమస్యలు తీరిపోవు

సింహం లాంటి వాళ్ళను తయారు చేస్తున్న సమాజాన్ని ఉరి తీయాలి అపరాధుల్ని కాదు శిక్షించాల్సింది అపరాధాన్ని అందుకు దోహదం చేసే పరిస్థితుల్ని

సింహం పట్ల ప్రేమ వెనుక నా అవగాహన అది

నా ఆలోచనలు గతంలోకి వెళ్ళాయి

## (2)

శ్రీరామనవమి పండగ మా ఊర్లో బాగా చేస్తారు తొమ్మిది రోజులదాకా కూడా ప్రోగ్రామ్స్ జరుగుతుంటాయి మా ఊర్లో ప్రదానమైన కేంద్రాలు నాలుగు చోట్ల ఉన్నాయి చిన్న చిన్నవి దాదాపు ప్రతివార్డులో ఉంటాయి అందుకోసం ఇంటింటికీ తిరిగి చందాలు వసూలు చేస్తారు ఇంకా డబ్బాల్తో వచ్చే పోయే మనుషుల్ని, రిక్షాల్ని, ఆగిన బస్సులోకి సైతం ఎక్కి వసూలు చేస్తారు

ప్రదాన కేంద్రాల్లో పోటాపోటీగా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తారు. ఓ చోట పాటకచేరి ఉంటే మరో చోట నాటకం ఉంటుంది ఇంకో చోట ప్రముఖ హరికథకుడి ప్రోగ్రాం ఉంటుంది ఆ రోజు మా వార్డులో చిన్న పిల్లలు ఏదో నాటిక వేస్తున్నారంటే నేను వెళ్ళాను

నిజానికి చిన్న పిల్లల నాటకాలు సరదాగా చూడాలి మూడు పంతుల మంది డైలాగులు అప్ప చెబుతారు అయినాసరే వారికి తగిలించే మీసాలు, కట్టే బట్టల్లో ఆకర్షణీయంగా ఉంటారు అంతకంటే ముఖ్యమైన విషయం ఏమిటంటే వారు ఎలాంటి భయానికి లోనుకాకుండా నటించటానికి ప్రయత్నించటం

మొత్తం మీద అది సాంఘిక నాటకమే అందులో ఓ కుర్రాడు నన్ను బాగా ఆకర్షించాడు అందుకు కారణం వాడు నటనలో చూపిస్తున్న 'ఈజ్', సోడాలమ్మే వాడి పాత్రను అతను పోషిస్తున్నాడు ఆ నాటకం మరింతగా రక్తి కట్టటానికీ, వాస్తవికంగా ఉండటానికి కాబోలు ఓ సోడా కేస్ పట్టుకొచ్చారు అందులో మొత్తం ఓ డజను సోడా లున్నాయి

ఆ కుర్రాడు 'సోడా బాబూ' అనరుస్తూ అచ్చం సోడాలమ్మే కుర్రవాడిలా నటించాడు అంతకంటే ఆ దృశ్యానికి ప్రాణం పోసిన అంశం మరోటుంది వాడు డబ్బులు ఇచ్చాకే ప్రేక్షకులకు సోడాలు కొట్టిచ్చాడు కొందరి కయితే చిల్లరలేదు పొమ్మన్నాడు

"ఎవరా కుర్రాడు బాగా చేస్తున్నాడే' అన్నాను

"ఆడా సిసింద్రీగాడు అన్నా రెవరో

"ఇంటి పేరు' అన్నాను

ఆయన నావంక విచిత్రంగా చూసి - అన్నాడు నరసింహం. సింహమంటారాడ్ని చూట్టానికి చిట్టెలుకలా ఉంటాడు గానీ సింహం లాంటోడే


"ఎవరబ్బాయి"

"సుబ్బిగాడు లేడూ వాడి తమ్ముడు

'సుబ్బిగాడు' నాకు తెలుసు. వాడు నా క్లాస్‌మేట్ ఎనిమిదో తరగతిదాకా వాడు మాతో చదివాడు ఆ తర్వాత మానేశాడు వాడి అసలు పేరు సుబ్బారావు అందరూ సుబ్బిగాడనే అంటారు. నల్లగా, తుమ్మ మొద్దులా ఉండే సుబ్బిగాడికి పొలాలు, డబ్బు రంధి తప్పితే చదువు మీద ధ్యాస ఉండేది కాదు

వాడి నాన్నకు కూడా వాడ్ని చదివించాలనే ఆరాటమేం లేదు కనీస లెక్కలు రాయటం, కూలీలకు డబ్బులివ్వటం, వడ్డీల కిచ్చిన వారి నుండి సక్రమంగా వసూలు చేసుకోవటం (సక్రమంగా అంటే తక్కువ కాకుండా అనే) వరకయినా నేర్చుకోవాలని చదివించాడు

ఆ కుటుంబానికి డబ్బులు కూడబెట్టడం అనే విషయం మించి ఎలాంటి అభిరుచీ లేనివారని మా పేటలో చాలామంది గుసగుసలాడు కుంటారు మొత్తం ఓ పాతిక ఎకరాల మాగాణి, మెట్టపొలం నలభై ఎకరాలూ ఓ పెద్ద మేడ ఉన్నాయి మేడ తాతల కాలం నాటిది సున్నం రాలిపోయి పెచ్చు లూడు తుంటుంది ఆ ఇంటి ముందు దాన్యం కుప్పలు



రాజ్ కుమార్ కులు మనాలి షూటింగ్ లో వుండగా కొత్త నటుడు వివేక్ ముష్రియన్ (రాజ్ కుమార్ కొడుకు) వచ్చినట్లు తెలుసుకున్నాడు ఆ కుర్రాడిని చూడాలి ఎక్కడవున్నాడో తీసుకురమ్మన్నాడు రాజ్ కుమార్ తనను గుర్తించేందుకు ఆ కుర్రాడు ఒక ఫర్లాంగు దూరంలో నిలబడ్డాడట అతన్ని నఖశిఖ పర్యంతం చూసిన రాజ్ కుమార్ "నా కొడుకు కాదు" పొమ్మ నటుమేకాదు "అనుపమ్ ఖేర్ కొడుకు" అని డిక్లేర్ చేశాడు తన కొడుకునే 'నా' కొడుకు కాదు అన్నాడంటే యిదేదో మిస్టరీనే!

## 'నా' కొడుకు కాదు....!



తప్పించి మంచి ముగ్గులయినా ఉండవు ఆ ఇంటి ముందూ వెనకనుండి వెళ్ళే గేదెల పేడ కూడా ఏరిచి పెట్టరు దాంతో పిడకలు చేసి ఆ గోడలన్నీ ఖరాబు చేశారు అవసరానికి వాళ్ళ దగ్గర పాలు పోయించుకునే వారు తిట్టని తిట్టులేదు అంతగా నీళ్ళు కలుపుతారు ఇంత సంపాదించినా పొట్టకు తినరనే పేరు ఉంది

అలాంటి ఇంటి నుంచి కళాభిరుచి ఉన్న వ్యక్తి రావటం సంతోషకరమైనదే

సింహం పట్ల నా అభిమానం మొలకెత్తడానికి కారణం ఆ నాటకమే ఆ నాటకం అయ్యాక వాడికోసం ఆగి ఇంటికి వెళ్ళేటప్పుడు కలసి అభినందించాను నాటకాలు వేయటంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించాను వాడి నటనలో ఎక్కడ లోపాలున్నాయో కూడా చెప్పాను సింహం చాలా ఆసక్తిగా విన్నాడు

వాడికళ్ళలో కొంత నిరాశ కూడా నేను గమనించకపోలేదు డబ్బుఖర్చుతో మిళితమైన ఎలాంటి అభిరుచుల్ని వాళ్ళ కుటుంబంలో దగ్గరకు రానీరు తనకా విషయం అప్పటికే అనుభవంలోకి వచ్చి ఉండవచ్చు

సుబ్బిగాడు ఆ తర్వాత ఓ రోజు కనబడితే అన్నాను 'ఏరా మీ సింహం మొన్న నాటకంలో బాగా నటించాడు చురుకైన కుర్రాడు కనీసం వాడ్నయినా బాగా చదివించండిరా'

ఏడ్చాడులే అన్నాడు నిర్లక్ష్యంగా

'అలా మాట్లాడకురా అన్నాను

బలే చెప్పావులే చదువుకొని ఏం చేయాలి? మీరంతా చదువుకుంటున్నారుగా రేపేం చేస్తారో నేను చూస్తాగా అన్నాడు

అప్పటికి నేను స్కూల్ ఫైనల్ చదువుతున్నాను సింహం బహుశా నాలుగో తరగతి చదువుతున్నాడు

నాకు అటునుండి నరుక్కురావాలనిపించింది సుబ్బిగాడికి చదవాలన్నా ఎటూరాదు కనీసం వీడ్నయినా చదివించేలా చేయాలి అందుకు ఒకటే మార్గం సింహాన్ని వాళ్ళతో పోరాడేలా చేయటమే సుబ్బిగాడ్ని ఎనిమిది దాకా చదివించాడు అందుకు కారణం వాడంత చదివితేగానీ వాడి బాబు ఆశించిన తెలివితేటలు కనబడలేదు. సింహాన్ని అంతదాకా చదివించగలడన్న నమ్మకం నాకులేదు. మహా అయితే మరో రెండేళ్ళు... ఆ తర్వాత వాడుకూడా పాలంపనులు. డబ్బులు వడ్డీ కివ్వటం, కట్టలేని వారి చెంబూ, తపాళ ఎత్తుకు రావటం.... ఓ చురుకైన తెలివిగల బాలుడి శక్తులన్నీ పనికి రాకుండా చేయటం – అది!

ఓ రోజు సింహాన్ని కూర్చోబెట్టుకుని చెప్పాను. నువ్వు బాగా చదువుకోవాలి. చదువుకుంటేనే ప్రపంచం గురించి తెలుస్తుంది. జీవితం అంటే

## జై! ఆంజనేయా!

ప్రతిధ్వని – 'రక్తతిలకం' లాంటి హిట్ చిత్రాలందించిన యువ దర్శకుడు బి. గోపాల్ కి ఆంజనేయస్వామి అంటే – అపరిమితమైన భక్తి. తాను దర్శకత్వం వహించే ప్రతి కొత్త చిత్రం ప్రారంభోత్సవ ముహూర్తం నాడు, మద్రాసులోని నాగేశ్వరరావు పంతులు పార్కు పక్కన వున్న "పళని ఆంజనేయ స్వామి" టెంపుల్ కి ఏడిగ్గా వెళ్ళి అర్చించి గాని ముహూర్తానికి హాజరు కారు

అలాగే– అవుట్ డోర్ షూటింగ్ కు బయలుదేరేటప్పుడు అతని సతీమణి శ్రీమతి ఉమ ఎదురు రాకుండా అడుగు ముందుకు వేయరు

డబ్బు సంపాదించటం ఒకటేకాదు మొన్న నువ్వు నాటకంవేశావ్ నీకు ఆనందం కలిగింది చూసినవాళ్ళు ఆనందించారు అలా ఎదుటి జీవితానికి అవసరం మీ ఇంట్లో చదివించటానికి ఒప్పుకోరు అయితే నువ్వు ఊరుకోకూడదు చదువుకొంటానని గట్టిగా చెప్పాలి రావటే అన్నం మానేయాలి ఏమైనా సరే నువ్వెలా అయినా చదువుకోవాలి నిన్నుకోరేది అదే

వాలోచెన్నప్ప ఎగాదిగా చూస్తూ ఆశ్చర్యంగా అన్నాడు

అలాగే అన్నా

తర్వాత వారం రోజులకు సుబ్బిగాడు కలిసి అన్నాడు

ఏరా నువ్వేమన్నావు మా వాడికి నూరిపోశావా?

దేనిగురించి

చదువుకోమంటూ

ఎందుకిలా అడుగుతున్నావ్?

వాడు మొన్న గొడవ చేశాడు

అదేదవాడ్ని అప్పుడే పెళ్ళిం చేస్తున్నారా?

మొన్న మాటల్లో డాక్టర్ చదువుతానంటూ రభస

డాక్టరంటే ఏమనుకున్నాడో లక్షలు పోయాలి

పోయి చస్తావా చాలా ఉందిగా

అంటే నువ్వెవన్నమాట వినంతేటి కారణం

ఏడ్చావ్ వాడ్ని నేనేం డాక్టర్ కోర్సు చదవమని చెప్పలేదు బాగా చదువుకోరా అన్నా అంతే

వాడికి బాగా ముదిరిపోయిందిరా నాటకాలూ చదువులంటూ మొదలుపెట్టాడు వాయగొట్టాం అన్నాడు

నా మనసు బాధతో మూలిగింది

చదువుకుంటానంటే కొట్టేవాళ్ళను మిమ్మల్నే చూశాను అన్నాను కసిగా

ఓర్నీ యవ్వ నువ్వుకూడా చెప్పొచ్చావ్ నీ మాటలువింటే మేం కూడా దేశం మీదపడాల్సిందే అప్పులకోసం అనేసి వెళ్ళిపోయాడు

అంతులేనంత కోపం వచ్చింది నాకు

మాకు కొన్ని అప్పులున్న మాట వాస్తవమే

# నర 'సింహం' కథ

అప్పులు చేయకుండా బతకటం వాళ్లలా అందరికీ సాధ్యం కాదుగదా. అయినా అప్పులు తీసుకునేవాళ్ళు ఉండబట్టేకదా ఏడాదికి రెండెకరాలు కొంటూంది.

"గొడ్డు వెధవ" అని తిట్టుకున్నాను కసిగా

(3)

నాకున్న కుటుంబ సమస్యల మూలంగానూ, చదువుకోవటంలో నిమగ్నం కావటం వల్లనూ నాకంతగా తీరికలభించేదికాదు. తీరికగా ఉన్నప్పుడు ఆలోచనల్లో 'సింహం' చోటు చేసుకునేవాడు ఓసారి వాడు ఊరవతల ఫంట కాలవలో ఈదుతున్నాడు. వాడు ఈదే చోట సుడిగుండాలున్నాయి. అయినా వాటినేం లెక్క చేసేవాడుకాదు. వంతెన మీదనుండి తల్లక్రిందులుగా. దూకేవాడు అక్కడ మునిగినవాడు సుడిగుండాలు దాటాక తేలేవాడు

నాకు వాడి ఈత ప్రావీణ్యానికి ముచ్చట వేసినా అక్కడకు వచ్చే వారందరూ బడి ఎగ్గొట్టి వచ్చేవారే ఈతలు కొట్టడం, సిగరెట్లు త్రాగడం వాళ్ళ పని అవన్నీ అయ్యాక ఏ మ్యాట్నీకో చెక్కేసే వాళ్ళు. విచారించి చూస్తే ఇందులో కూడా సింహం తప్పేం లేదనిపించింది. వాణ్ని స్కూల్‌కు వెళ్ళనీయకుండా, జీతగాళ్ళను వేరె పనులకు పురమాయించి గొడ్లను మేపుకు రావటానికి పంపించేవారు. వారందరితో చేరి ఆ అలవాట్లకు లోనుకావటం ఆరంభించాడు సింహం సిగరెట్లకు డబ్బులు దొరక్క ఎంగిలి సిగరెట్లు తాగటం నా కంట బడింది నాకు వాణ్ని చూస్తున్నప్పుడల్లా దిగులు వేసేది

సింహం మారిపోతున్నాడు. ఈసరికే బాగా మారిపోయి ఉంటాడు. చదువుకోవాలనే కోర్కె సమాధి అయి ఉంటుంది డబ్బుల కోసం ఆరాటం మొదలైంది. అప్పులు చేయటం ప్రారంభించాడు వాటిని తీర్చటం ఎలా? ఇంటి నుండి ఎవరూ పైసా ఇవ్వరు. సింహంలో మార్పుకు దోహదపడిన పరిస్థితి సరిగ్గా ఇక్కడే ఆరంభం.

ఇంట్లో బియ్యం, వడ్లు, ఇంకాకొన్ని వస్తువులు దొంగతనంగా బయటకు తీసుకుపోవటం ప్రారంభించాడు.

ఈ విషయంలోనూ వాడి ప్రావీణ్యం బయటపడింది ఏది ఎలా పోతూందో, అసలు పోయిందో, లేదో కూడా తెలుసుకోలేకపోయే వారు.

సింహంలో కొన్ని ప్రత్యేకతలున్నాయి దురదృష్టవశాత్తు వాటిని మంచికి ఉపయోగించే అంశాన్ని వాడి నాన్న, అన్నలు ధ్వంసం చేశారు.

రెండో మార్గంలో అది ఉపయోగపడింది. ఎప్పుడూ త్వరపడే తత్వం కాదు వాడది మెల్లగా స్టడీ చెయ్యటం, ఓ ప్రణాళిక రూపొందించటం. దాని ప్రకారం నడవటం వాడి అలవాటు. ఆ ప్రణాళికను రూపొందించటంలోనే వాడి తెలివితేటలు వెల్లడయ్యేవి.

ఈ దొంగతనాల విషయాలన్నీ నాకు వెంటనే తెలియలేదు ఆ తర్వాత తెలిసినవే. నేను స్కూల్ ఫైనల్ పూర్తి చేయటంతోనే వేరే ఊరు వెళ్ళిపోయాను. అయినా శెలవులకు వచ్చినప్పుడు మాత్రం వాడు కనపడినా, కనపడకపోయినా ఏం చేస్తున్నాడనేది మాత్రం ఆరా తీసేవాణ్ని మేం ఇద్దరం కలిసి మాట్లాడుకుంది బహు తక్కువ సందర్భాలలోనే. అయినా వాడి పట్ల నాకంత ప్రేమ. ఆరాటం నా పట్ల కూడా 'అన్న'గా వాడికి అంత గౌరవం ఉంది

"అన్న" అనే పదాన్ని సరైన అర్థంలో వాడి పిలుపు నాకు అనుభూతింప చేసింది

నాకు మరో నిజం తెలిసి దిగ్భ్రాంతి చెందాను!

దొంగతనం అనేది ఆ ఇంట్లో మొదలైంది సుబ్బిగాడితోనే వాళ్ళ నాన్న కూడా చేసేవాడేమో! ఆయన చేతి నుండి పైసా జారకపోవటంతో ఇలా కక్కుర్తి పడేవారు.

సుబ్బిగాడు ఏదో సందర్భంలో తన జీవిత కోర్కెల్ని ఎవరితోనో చెప్పాడట అవి హోటల్లో రోజూ టిఫిన్ చెయ్యటం, ఇస్త్రీ బట్టలు ధరించటం. ఓ ఫ్యాంటూ చొక్కా కుట్టించుకోవటం, గడ్డ పెరుగు తినటమూనంట

## మిస్టరీగమనిస్తే?

హాయ్ మిస్టర్! నువ్వు దేన్నైనా చూసి రాస్తున్నావో
చూశాకానే సొంతంగా రాస్తున్నావో
నీ రచన చూశాకా నేను గుర్తుపట్టేయగలను!
ఆకాశంలో ఆ మేఘం ఎలాంటిదో గాలికి
తెలుస్తుంది!

చూసి రాస్తున్నదైతే, అందులో నువ్వు పలకవు,
నీ మనస్సు పాడదు; నీ భావం బైటికి చూడదు;
చదివినవారు పసిగడతారు నీ చేతి గుణాన్ని
నీ మూతి కదలికలో నలుగుతున్న మూగతనాన్ని
చూడకుండా దేన్నీ, ఎవరు మాత్రం స్పందిస్తారు?
చూస్తూ చూస్తూనే రాసేసిందాంట్లో నీదైన
స్పందన
ఏ శాతంలో ఉంటుందో మిస్టర్! కొంచెం దూరంగా
జరిగి చూసిన తరువాత నాతో చెప్పు!
ఇంద్రధనుస్సుని చూడు! మయూరనాట్యం చూడు!
సాగరతాండవం, మారుత స్ఫోటనం
అరణ్య సంగీతం అనుభవించి, వెనువెంటనే
అనుకరించావో నువ్వు రాసినవన్నీ
వాటిలాగే చెరిగిపోతాయి వెనక్కు తిరగ్గానే!

హాయ్ మిస్టర్! మిస్టరీ ఎక్కడుందో గమనించి
రాయడం మొదలెడితే నేనంటా 'మాస్టర్' అని!

- డాక్టర్ మిరియాల రామకృష్ణ

వాళ్ళ నాన్న ఎతికుండగా ఆ కోర్కెలెటూ తీరవు వాళ్ళ నాన్నగారు కూడా వెంటనే ఏమీ పోరు. అందుకే సుబ్బిగాడు ఈ కార్యక్రమం ఆరంభించాడు. సుబ్బిగాడి నాన్నకు శక్తి కొంత తక్కువ కావటంతోనూ, కాళ్ళకు తీట, కీళ్ళకు నొప్పులు రావటంతో, ఇనప్పెట్టె తాళాలు బొడ్లో ఉంచుకొని కొంత మేనేజిమెంటుని సుబ్బిగాడికి అప్ప చెప్పాడు. అందుకే సుబ్బిగాడి విషయం తెలిసినా అంతగా మాట్లాడేవాడు కాదు

మరో సుగుణం సుబ్బిగాడిలో ఉంద వాడు దొంగతనంగా తెచ్చుకున్న డబ్బులతో కొనుక్కున్న వాటిని పదిమంది ముందు నిలబడి ఒక్కడే తింటాడు గానీ చచ్చి గీపెట్టినా చేయి విదల్చడు. అందుకు సైతం సుబ్బిగాడి తండ్రికి మహదానందం!

రాను రానూ ఇంట్లో అవకాశాలు బాగా దెబ్బతిన్నాయి సుబ్బిగాడి కంటపడ్డాక, తిట్టి, కొట్టి లాభంలేక అన్ని దారులూ మూశేసాడు సింహానికి అప్పుడు ఇబ్బంది మొదలైంది.

చదువు నాశనమైంది. పొలం వెళ్తున్నాడు. అయినా డబ్బులు లేవు. తోటి వారంతా ఎగతాళి చేస్తున్నారు. తాను చూస్తున్న సినిమాలు కొత్త కొత్త ఆలోచనల్ని కలిగిస్తున్నాయి తమ కంటే ఏ ఆస్తులూ లేనివారు కడుతున్న బట్టలూ, ఖర్చు చేస్తున్న డబ్బు చూస్తుంటే సింహంలో సంఘర్షణ.

డబ్బు .. డబ్బు.. డబ్బు కావాలి.

అప్పటికి వాడి వయసు పది దాటలేదు

* * * *

గ్రాడ్యుయేషన్ చదివే అవకాశం నాకు లభించలేదు వెంటనే ఏదో ఒక ఉద్యోగం చూసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఓ హోటల్లో సూపర్ వైజర్‌గా చేరాను. ఆ ఉద్యోగంలో చేరాక మరో విషయం గురించి ఆలోచించేంత తీరిక దొరకలేదు. దాదాపు పదిహేను గంటలు పని పని చేయటం, నిద్ర పోవటం, తిరిగి పని చేయటం రోజులెంత త్వరగా గడిచిపోతున్నాయో కూడా తెలిసేది కాదు అలాంటి సందర్భంలో హోటల్లో నేనున్న సమయంలో .

"అన్నా" అంటూ వచ్చాడు సింహం.

"ఏంటిరా? ఎక్కడ్నుంచి" అన్నాను ఆశ్చర్యంగా.

"ఇక్కడ్నుంచే" అన్నాడు నవ్వుతూ

"టిఫిన్ చేస్తావా?"

"భోం చేయాలి" అన్నాడు.

"భోం చేస్తావా... అయితే అక్కడ టిక్కెట్ తీసుకో. పైన మీల్స్" అన్నాను.

"డబ్బుల్లేవన్నా" అన్నాడు.

"అలాగా . సర్లే నువ్వు పైకి వెళ్ళు నేను టిక్కెట్టు, తెస్తా" అంటూ వాణ్ని పంపించాను సొంతఖాతాలో రాసుకొని టిక్కెట్ తీసుకొని పైకి వెళ్ళాను. వాడు ఆవురావురుమంటూ తింటుంటే జాలి వేసింది. ఏభై ఎకరాల పైబడ్డ ఆసామి కొడుకేనా వాడనిపించింది.

ఇంతకూ వీడెలా వచ్చాడు? ఇంటి నుండి

# నర 'సింహం' కథ

పారిపోయా? గొడవపడా? అనుకున్నాను. భోజనం అయ్యాక నవ్వుతూ వచ్చాడు

"ఏమిట్రా ఇలా వచ్చావ్? సంగతేమిటి? నేనిక్కడున్నట్టు నీకెలా తెలుసు" అన్నాను

"ఊరికే ఇలా వచ్చాను. ఆకలిగా ఉంది. నువ్వు కనపడితే పిలిచాను"

"ఇంటి దగ్గర పోట్లాడి వచ్చావా?"

తలదించుకున్నాడు.

"ఫర్వాలేదు. నాకు చెప్పు. నిజం చెప్పు" అన్నాను.

నాతో వాడు అబద్ధం చెప్పలేకపోయాడు అప్పటికే వాడు అబద్ధాలు చెప్పటంలోనూ నైపుణ్యం సాధించాడు

"నీకు అబద్ధం చెప్పలేనన్నా. ఇంటి దగ్గర నుంచి నాలుగు వేలు చెప్పకుండా తెచ్చాను బట్టలు కొనుక్కుందామని షాపులోకెళ్తే వాళ్ళు డబ్బులు తీసుకున్నారు" అన్నాడు

"ఎందుకిలా వేశావ్?"

వాడు తిరిగి తల దించుకున్నాడు.

"సర్లే ఏ షాపో చెప్పు" అన్నాను

"వస్తావా" అన్నాడు

కౌంటర్లో చెప్పి ఆ షాపుకు వెళ్లాం. వాళ్ళు నన్ను సాదరంగా ఆహ్వానించారు

వాళ్లంతా కాఫీకి మా హోటల్‌కే వస్తారు

కుర్రాడు చూస్తే ఇంతున్నాడు బట్టలు కావాలంటూ వచ్చాడు అనుమానం వచ్చిందండీ అన్నీ వందల కాయితాలు మొత్తం మూడు వేల తొమ్మిది వందలు ఎవరయినా చూస్తే చంపయినా ఎత్తుకుపోతారు కదా" అన్నారు

నేను సింహం కేసి చూశాను వాడు తల దించుకున్నాడు అలా దించుకుంటున్నప్పుడు వాడి కళ్లెందుకో మెరిసాయి అప్పుడు సింహం భవిష్యత్‌లో పెద్ద సంచలనం సృష్టించగలడని నేను భావించలేదు. .

"మా మనిషిని ఇచ్చి వాళ్ల ఇంటికి పంపించాలనుకున్నాం పెద్దవాళ్లను పిలుచుకు రమ్మని డబ్బు తీసుకొని పంపాం" అన్నారు నవ్వుతూ.

"నాకు తెలిసిన వారి అబ్బాయిలెండి మీరో కుర్రాడినిచ్చి పంపండి నేను వెళ్లటానికి హోటల్లో ఎవరూ లేరు" అన్నాను

"సర్లెండి" అన్నారు

నేనలా చెప్పటానికో కారణం ఉంది సుబ్బిగాడు నన్ను చూస్తే ఈ దొంగతనం నువ్వే చేయించావన్నా అంటాడు లేకుంటే నాలుగు కాదు పదివేలు పోయాయనయినా అంటాడు

"ఇంకెప్పుడూ ఇలా చెయ్యకు" అన్నాను.

సింహం నవ్వాడంతే ఆ నవ్వులో తను చేసిందానికి ఎలాంటి భయం లేకపోగా, వాళ్ళకిలా చేయాల్సిందే అనే భావం తళ తళలాడింది

సింహం గురించి నా అంచనా తప్పయింది

వాడెంతో గొప్పవాడు కాగలడనుకున్నాను కానీ ఇలా మారాడు ముందు ముందు మరెలా మారనున్నాడో!?

* * * *

ఈ సంఘటన జరిగాక నా జీవితంలోనే చాలా మార్పులొచ్చాయి నేను ఆ హోటల్ నుండి మానుకోవటం జరిగింది ఆ తర్వాత విచిత్రమైన పరిస్థితుల్లో ఏ ఉద్యోగమూ లేకుండానే నా వివాహం రాజీతో జరిగిపోయింది నాకెందుకో ఆత్మవిశ్వాసం పాలు కొంచెం ఎక్కువ దాన్ని చాలామంది అహంకారం అంటుండేవారు

మనుషుల్ని, ముఖ్యంగా నా చుట్టుప్రక్కల వారిని, నా బంధువుల్ని అంతర్లీనంగా ఎంతగానో ప్రేమించేవాడ్ని ఆ భావం మాత్రం ప్రకటించే వాడ్ని కాదు వారితో ముక్కుకు సూటిగా వ్యవహరించటంతో వారి దగ్గర నాకేమంత మంచి పేరు లేదు అలాగే నాలో మరో చెడ్డ లక్షణం కావచ్చు- ఉండేది ఎవరితోనైనా మాట వస్తే ఇంక మాట్లాడేవాడ్ని కాదు దాదాపు సంబంధాలు తెంచుకోవటం నా పద్ధతిగా ఉండేది ఎలాంటి ఉద్యోగంలేని ఆ పరిస్థితుల్లో పెళ్లి చేసుకోవటమే పిచ్చి పనయితే అందరితో తగాదాలు పడటం, వాళ్ళు పొరపాటుగా అన్నా విశాల దృక్పథంతో ఆలోచించలేక పోవటంతో, ఆర్థికపరమైన ఇబ్బందులే కాక మానసికపరమైన వత్తిడికి లోనయ్యే వాడిని ఆ సమయంలోనే నేనూ రాజీ దారుణంగా పోట్లాడుకునే వాళ్ళం ఇప్పుడా సంఘటనలు తలుచుకుంటే నవ్వు వస్తుంది. నిజంగా పోట్లాటలన్నింటికి మూలం ఈ ఆర్థిక బాధలే ఆర్థికమంత్రిగార్కి బడ్జెట్‌లో లోటు ఉండి పన్నులు పెరిగితే, అవి వెంటనే సంసారాల మీద ప్రభావం చూపిస్తాయి

అంత పేదరికంలోనూ గర్వంగా బతకటానికి కారణం పట్టుదల గమ్యం చేరటం పట్ల నమ్మకం అందుకు వేచి ఉండటం ఇవే అసలు నా గమ్యం వేరైనా, పెళ్లి చేసుకొన్నందుకు నా భార్యకూ పిల్లలకూ కనీస జీవితం అందించటమే నా గమ్యం అప్పుడు మనుగడ కోసం పోరాటం సామాన్య అంశంకాదు ఈ వ్యవహారంలో పడి 'సింహం సంగతి మరిచిపోయాను దాదాపు ఆయిదారు సంవత్సరాలు గడిచాక ఓ ఉదయం దినపత్రికలో ఓ వార్త నన్ను దిగ్భ్రాంతపరిచింది

అది రాఘవయ్యగారి హత్య

ఆ హత్య చేసింది సింహం!

(మిగతా పై వారం)

"చావా శివకోటి" సీరియల్
"డాక్టర్లొస్తున్నారు జాగ్రత్త"
త్వరలో ప్రారంభం!

(పెద్దకథ)

# నరసింహం కధ

(గత సంచిక తరువాయి)

"రాఘవయ్యగార్కి నలభై సంవత్సరాలు దాటుతున్నాయి. అప్పటికే బతుకు భారం ఆయన్ను కృంగదీసింది. లావుపాటి కళ్లద్దాల్తో సమాజంకేసి దీనంగా చూసే ఆయనకు ముగ్గురు ఆడపిల్లలు. ఇద్దరు మొగపిల్లలు. అందరూ చిన్నవార్తే. ఆయన ఓ సారా కాంట్రాక్టర్ దగ్గర ఉద్యోగం చేస్తున్నాడు. ఆ వ్యాపారికి చెందిన లెక్కలు రాయటం, చిల్లర అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బును బ్యాంక్‌లో డిపాజిట్ చెయడం లాంటి పనులు చేసేవాడు.

సింహం ఇంట్లో పరిస్థితులు మరీ అధ్వాన్నంగా మారిపోయాయి. తిండి కూడా సరిగ్గా పెట్టేవారు కాదు. అయినా వాడు లెక్క చేయలేదు. వాడికో సర్కిల్ ఏర్పడింది. వారంతా సింహం కోసం డబ్బులు ఖర్చు చేస్తుండేవారు. వారిలో కొందరికి వారి పెద్దలు డబ్బులు ఇస్తున్నా ఎక్కువ భాగం దొంగతనంగా తెచ్చుకొనేవారు. వారంతా సింహాన్ని అభిమానించటానికో కారణం ఉంది

చీకటిపడగానే వారంతా ఊరిమీద పడేవాళ్ళు. ఆ బ్యాచిలో కొంతమంది ఉపయాన ఎక్కడెక్కడ కొబ్బరికాయలు ఉన్నాయో నోట్ చేసుకొనేవారు. ఆ రాత్రికి వాటిని కొయ్యటం, మూతులు పగలగొట్టుకుని తాగటం, ఆ కార్యక్రమంలో సింహం ఎప్పుడూ ముందుండేవాడు. చక చక చెట్లు ప్రాకటం, కొబ్బరికాయలు మెలితిప్పి తెంచటం... దుప్పట్లోకి మెల్లగా జారవేయటంలో వాడు ఆరితేరాడు. అలాగే తమ అభిమాన నాయకుడి సినిమా విడుదలయితే రాత్రికి రాత్రి అందరి ఇళ్ళలోనూ పూలు కోసుకొచ్చి నేలకు వెళ్ళి నాలుగు ఆటలకూ తెరమీద పూలు విసురుతుండేవాడు రాను రానూ వాళ్ల బ్యాచ్‌కు డబ్బులు అందటం కష్టమైంది. క్రమక్రమంగా సర్కిల్ సన్నబడటం మొదలైంది. ఆఖరకు సింహంతో వెంకటరమణ అనే ఓ కుర్రాడు మిగిలాడు వాణ్ని 'వెంకూ' అని పిలిచేవారు. వారిద్దరూ కలసి ఏ పనైనా చేసేవారు. వెంకూకు కూడా వాళ్లింట్లో అంతగా అవకాశాలు లభించేవికావు

వెంకూ వాళ్ల కుటుంబం కూడా చెప్పుకోదగ్గదే. అయితే వారిది మరో రకమైన పరిస్థితి. ఆ ఇంట్లో ఎవరికీ అదుపులేదు. ఎవరిష్టం వచ్చిన రీతిలో వారు ప్రవర్తిస్తుండేవారు ఎవడి కందింది వాడు తీసుకుపోవటంతో ఆ కుటుంబ పరిస్థితులు బాగా దెబ్బతిన్నాయి. కాగా అప్పటికే ఓ తరహా జీవితానికి అలవాటుపడ్డ వారికి ఈ పరిస్థితి ప్రాణాంతకంగా ఉంది.

ఓ రోజు ఇద్దరూ కూర్చుని సుదీర్ఘంగా చర్చించుకున్నారు.

"మనం డబ్బు సంపాదించాలిరా" అన్నాడు వెంకూ.

"ఏం చేద్దామంటావు" సింహం

"ఏదైనా దొంగతనం చేద్దాం".

"పట్టుకుంటే"

"పట్టుకోకుండా చేయాలి. మనం కొబ్బరికాయలు చేయటంలా"

"అది వేరురా. అందరూ ఇంట్లో నిద్రపోతుంటే కాయలు తెంపుకుపోవటమేముంది. ఓ వేళ పట్టుకున్నా తిట్టి వదిలేస్తారు".

"అయితే ఏం చేద్దామంటావ్?

"మనం చిన్న చిన్న ఇళ్లల్లో దొంగతనం చేసి ఉపయోగంలేదు".

"మరేం చెయ్యాలంటావ్?"

"బ్యాంక్ దోపిడి చేయాలి"

వెంకూ అదిరిపోయాడు.

"నీకు పిచ్చి పట్టలేదు కదా. ఇదేం సినిమా కాదు."

"కాదురా. కొడితే ఏనుగు కుంభస్థలాన్ని కొట్టాలి. నాకు చాలా రోజుల నుండి ఓ ఆలోచన ఉంది. ఎంత కాలం కొబ్బరికాయల్తోనూ, చిల్లర డబ్బుల్తో నెట్టుకొస్తాం. బాగా సంపాదించి ఈ ఊరు విడిచిపోదాం"

"ఊరు విడిచా?"

"అవును. ఈ ఊరంటే, ముఖ్యంగా నా కసహ్యం పుడుతూంది. ఇంత డబ్బుంది. ఏం ఉపయోగం చదువుకోవాలంటే ఏడుపు, తిండానికి ఏడుపు, ఓ సరదాలేదు పాడు లేదు. ఎందుకంటావు" అన్నాడు సింహం.

"నిజమేరా మీ అంత దారుణం ఎక్కడా ఉండదు. మా ఇంట్లో అయితే డబ్బులు లేవుగానీ... ఉంటేనా" అన్నాడు వెంకు.

"నేనో ప్లాన్ ఆలోచిస్తా"

"బ్యాంక్ దొంగతనమేనా?"

"బ్యాంక్‌ను దోచుకోవటం మనవల్లేమౌతుంది గానీ... బ్యాంకుకు వచ్చే వారి నుండి దోచుకోవాలి. అయితే అది ఈ ఊర్లో కాదు. వేరే చోటికి వెళ్లాలి. ఆ ప్రాంతాన్ని మనం కొన్ని రోజులు పరిశీలించాలి" అన్నాడు సింహం.

"డబ్బులు కావద్దా" వెంకూ సందేహం.

"ఎందుకు. భోంచేయగానే బండెక్కుదాం. పదిగంటలకు అక్కడకు చేరుకుంటాం. బ్యాంక్ కూడా అప్పుడే తెరుస్తారు. రెండు గంటలు పరిశీలిస్తాం. సాయంకాలం ఇంటికొస్తాం.

"టిక్కెట్లు"

"టిక్కెట్లెందుకు"

"రైల్లో టి. సీలు పట్టుకుంటే"

"మన రూట్‌లో టి. సీ. వచ్చి రెండు సంవత్సరాలయింది. మనకు దిగులొద్దు. అంతగా అవసరమైతే ఉండనే ఉన్నాయి" అన్నాడు.

వెంకూ నవ్వాడు.

ఆ రోజు నుండి కార్యక్రమం ప్రారంభమైంది. రోజూ రావటం. వారెన్నుకున్న బ్యాంక్ ప్రాంతాల్లో ఎవరికీ అనుమానం రాకుండా పరిశీలించటం ప్రారంభించారు. అక్కడికి రోజూ వచ్చే కస్టమర్స్‌ను వారు గుర్తించారు. అయితే వారు ఎంత డబ్బు తెస్తారో, ఎంత తీసుకు వెళ్తారో అర్థమయ్యేది కాదు. కొందరు సైకిళ్ళు మీద రావటం జరిగితే, మరికొందరు స్కూటర్ల మీద, ఇంకొందరు రిక్షాల్లో వస్తుండేవారు. ఎందుకో సింహం ఈ మూడిటి మీద వస్తున్న వారిని పట్టించుకోలేదు.

అప్పుడు తగిలాడు రాఘవయ్య!

రాఘవయ్యగారు రోజూ బ్యాంకుకు నడిచొస్తాడు. ఆయన చేతుల్లో పెద్ద బ్యాగ్ ఉంటుంది. దాన్నిండా పాత నోట్ల కట్టలుంటాయి. సారా ఆఫీసులో వాటన్నింటినీ ఏరి, లెక్కలు పెట్టి, కట్టలు కట్టుకు తెస్తారు. వారి షాపు బ్యాంక్‌కు దగ్గరగా ఉంటుంది. ఆ బ్యాంక్ మంచి రద్దీగా ఉండే ప్రాంతంలో ఉంది. కాబట్టి ఎవరో చేస్తారనే అనుమానం రాలేదు. సైకిల్ తొక్కటం ఆయనకు రాదు. కొద్దిపాటి దూరానికి రిక్షాలో రావటం ఆయనకిష్టం ఉండదు.


బ్యాంక్‌ను ఎన్నుకోవటంలో కూడా సింహం తనదైన పద్ధతి అవలంభించాడు. అక్కడ ఎవరికి వారు హడావుడిగా తిరుగుతుంటారు. ప్రక్కన ఏం జరుగుతుందో కూడా పట్టించుకోరు.

చుట్టుప్రక్కల లారీలూ, తోపుడు బండ్లు అడ్డదిడ్డంగా ఆగి ఉంటాయి. కాకా. హోటల్స్ రికార్డుల హోరు బీభత్సంగా ఉంటుంది. తమ పనికి ఆ ప్రాంతమైతేనే సులువు అనుకున్నారు. జనం అంతగా లేని ప్రాంతమైతే ఎవరెవరు వస్తున్నారో, గమనించే అవకాశం ఉంది. నేరం చేసి దొరికినా, దొరకకపోయినా తమ వివరాలు అందించే ప్రమాదం ఉంది. అంత జాగ్రత్తగా ప్లాన్ రూపొందించాడు సింహం.

రాఘవయ్య గారిని దృష్టిలో పెట్టుకున్నాక కొంత కాలం ఆయన మీద నిఘా ఏర్పాటు చేశారు. ఆయన

పి. చంద్రశేఖర అజాద్

అలవాట్లు ఏమిటి? ఆయన డబ్బు తెచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉంటాడా? ఏమైనా ఆలోచిస్తుంటాడా? చేతిలో సంచి పట్టుకుంటాడా? చంకలో పెట్టుకుంటాడా? లాక్కుని పారిపోతే ఎలా ఉంటుంది? అరిచి గల్లంతు చేస్తే పట్టుకోవటానికి ఏమైనా అవకాశం ఉందా? ఇవన్నీ క్షుణ్ణంగా పరిశీలించారు.




ఆ తర్వాత రాఘవయ్యగారు కలెక్షన్స్ ఏవే రోజుల్లో డిపాజిట్ చేస్తారు? రోజూ సేల్స్ ఎంత ఉంటుంది? ఆ తర్వాత పేమెంట్‌కు ఎంత డ్రా చేస్తారు? అన్నీ లెక్కలు చెయ్యటం ప్రారంభించారు. ఆ సారా కంపెనీ వారు లక్షలు దాటితే గాని డ్రాఫ్టులు తియ్యరు. వేలు వారికో లెక్క కాదు. ఏది వేసినా తీసినా వేలల్లోనే ఉంటుంది.

ఆ నిర్ణయానికొచ్చాక తేదీ నిర్ణయించారు.

* * * *

"ముందు మనకో కత్తి కావాలి" అన్నాడు సింహం"

"ఎందుకు?"

"ఎందుకేమిటి? వాడి నుంచి సంచి లాక్కుని మనం పరిగెత్తాలి. ఓ వేళ దాన్ని విడిచి పెట్టకుండా పట్టుకుంటే కత్తి చూపించాలి"

"అప్పటికీ విడిచి పెట్టకపోతే"

"పొడి చెయ్యాలి"

"అమ్మో హత్యా" అన్నాడు భయంగా వెంకూ.

"అవసరమైతేనే. అయినా మనం అన్నిటికీ సిద్ధపడాలి. 'సాహసం సేయరా డింభకా' అన్నాడు రంగారావు పాతాళభైరవిలో గుర్తు లేదా?"

"అయితే వెంటనే మనం కత్తి కొనాలి"

"కొందాం. దానికి రెండు వైపులా పదునుంటే మరీ

మంచిది" అన్నాడు సింహం

ఆ రోజే ఇద్దరూ కలిపి ఆరంగుళాల కత్తి కొన్నారు ఆ కత్తి చివర కొంత వంపు కూడా ఉంది వెంకూ ఆ కత్తిని చూసి దడుసుకున్నాడు అంత భీకరంగా కనిపించిందది అంతా అయ్యాక ప్రోగ్రాం నిర్ణయించుకున్నారు

ఆ రోజు పన్నెండో తారీఖు

రాఘవయ్యగారు లోనికి వెళ్లటం స్పష్టంగా కనిపించింది ఆయన చేతిలో బ్యాగ్ ఖాళీగా వ్రేలాడుతోంది

సింహం వెళ్లి టీ తాగొచ్చాడు వెంటనే సిగరెట్ వెలిగించాడు రామయ్యగారు ఎంత తేగలడనే విషయంలో వారికి సందేహంలేదు అది వేలల్లో ఉంటుంది ఆ బ్యాగ్ విడిచి పెడతాడా లేక దాడి చేయాల్సొంటుందా అనే ఆలోచన అప్పటికే మానసికంగా తయారైపోయాడు అంతకు ముందు సాయంకాలం వెంకూతో కలిసి తాగాడు

రేపటితో నూతన జీవితంలోకి ప్రవేశిస్తున్నామనే ఊహ వారిద్దర్నీ ఎంతో ఆనందానికి గురి చేస్తుంది ఆ రాత్రే ఆ డబ్బుతో ఎక్కడికి పోవాలో; ఏమేం చేయాలో నిర్ణయించుకున్నారు

ముందు మద్రాసు వెళ్లటం అక్కడ తమ అభిమాన నటుడ్ని చూడటం ఆ తర్వాత తమ దగ్గర డబ్బు ఉందనే విషయాన్ని ఎవరికీ తెలియనివ్వకుండా ఎక్కడైనా చిన్నగా పనిలో కుదరటం కొంత అనుభవం సంపాదించాక స్వయంగా వ్యాపారాలు నిర్వహించటం

ఆ రాత్రి వారి సంభాషణ వింటే బాలలూ, యువతరం ఎంతగా ప్రక్కదోవలు పడుతుందో అర్థం అవుతుంది కుటుంబ, సామాజిక పరిస్థితులు వారిలో నేర మనస్తత్వాన్ని ఎంతగా ప్రేరేపిస్తున్నాయో, జీవితాన్ని అనుభవించటమనే ఆలోచనకూ, విచ్చలవిడితనానికి పునాదులు ఎక్కడున్నాయో కూడా అత్యంత స్పష్టంగా కనపడుతుంది

సింహం బ్యాంక్ ద్వారంకేసి చూస్తున్నా అతని కళ్లు పరిసరాల్ని మాస్తున్నాయి ఆ రోజు సోమవారం కావటంతో, అంతకు ముందు రోజు శెలవు కావటంతో మామూలు కంటే హడావుడిగా ఉంది వచ్చే పోయే రిక్షాలు వాటికి అడ్డంపడుతూ తోపుడు బండ్లు చూట్టానికి జనసముద్రంలా ఉంది సింహం సిగరెట్ క్రింద పడేసి నలిపాడు అప్పటికది నాలుగో సిగరెట్ టీస్టాల్ ఓనర్ అది గమనించినా అంతగా పట్టించుకోలేదు రోజూ అనేకమంది అక్కడ కూర్చుని టీలు తాగుతూ సిగరెట్లు కాల్చి పడేస్తుంటారు

వెంకూలో టెన్షన్‌తో కూడిన అనుభూతి కలిగింది

రామయ్యగారు చేతిలో బ్యాగ్‌తో బయటకు అడుగుపెట్టాడు

ఇప్పుడా బ్యాగ్ బరువుగా వుంది సింహం లేచి నిలబడ్డాడు వెంకూ కూడా సింహం వెనకే నడిచాడు కత్తి సింహం దగ్గరుంది వెంకూకు థ్రిల్లింగ్‌గా ఉన్నా ఎందుకో భయం పీడిస్తూనే ఉంది ముందు సింహం నడుస్తున్నా వెనక పిల్లిలా నడుస్తున్నాడు చూసేవారెవరికైనా వారిద్దరూ కలసి వెళ్తున్నారనే అనుమానం రాదు

వెంకూ భయంతో గాని, అనుమానంతో గాని తన జీవితానికి చెంది ఆ క్షణమే రక్షణ వలయాన్ని నిర్మించుకున్నాడు

రామయ్యగారు నడుస్తున్నారు ఆయన ఆలోచనల్లో ఉన్నా బ్యాగ్‌ను గట్టిగానే పట్టుకున్నాడు

సింహం విసురుగా ముందుకు నడిచి బ్యాగ్ లాక్కోబోయాడు రాఘవయ్యగారు విడిచిపెట్టలేదు 'ఏమిటి' అంటూ కంగారుగా వెనక్కు తిరిగాడు ఆసరికే సింహం తల తిరిగిపోయింది ఇప్పుడు కేకలు వేసినాసరే జనం పట్టుకుంటే కొట్టి

> ## నిజం
>
> వ్రాయాలని వ్రాసేది కవితకాదు
> స్పందననుంచి ఒలికేదే కవిత!
>
> నవ్వాలని నవ్వేది నవ్వుకాదు
> మది జలపాతమునుంచి-
> మోదముతో జాలువారేదేనవ్వు!
>
> ఏడ్వాలని ఏడ్చేది ఏడ్పుకాదు
> గుండెగది గోడల చెమ్మగింపు-
> నుంచొచ్చేదే నిజమైన ఏడ్పు!
>
> బ్రతకాలని బ్రతికేది బ్రతుకుకాదు
> భావిపౌరులకు ఆదర్శంగా నిలచేదే
> నిజమైన బ్రతుకు!!
>
> -బడబాగ్ని అరుణకుమారి

చంపుతారు రామయ్యగారు దిగ్భ్రాంతితో చూస్తుండగానే బొడ్లు నుండి కత్తి తియ్యటం కసుక్కున పొడిచెయ్యటం జరిగింది

"అమ్మో" అంటూ బిగ్గరగా ఆర్తనాదం చేశాడాయన

సినిమా పాటల హోరులో కొందరికే వినపడింది సింహం పొడిచిన వెంటనే కత్తిని వెనక్కు లాగటం, బ్యాగ్ అందుకొని పారిపోవటం క్షణాల్లో జరిగిపోయింది

వెంకుకు వెన్నులో నుండి చలి పుట్టుకొచ్చింది కళ్ల ముందు రక్తం దారలుగా కారుతుండగా రామయ్య కూలిపోయాడు జనం అంతా ఆయన చుట్టూ చేరుతున్నారు మెల్లగా వెనక్కి తిరిగి పక్క సందులో నుండి వేగంగా నడిచాడు కొంత దూరం పోయాక ఆ నడక పరుగుగా మారింది సరాసరి రైలుస్టేషన్‌కొచ్చి బండెక్కేశాడు

పరిగెత్తుతున్న సింహాన్ని కొందరు గమనించక పోలేదు అయితే చేతిలో కత్తితో భయంకరంగా కనపడుతుంటే వాళ్లు భయంతో అవాక్కయి పోయారు క్షణాల్లో రాఘవయ్యగారిని రిక్షాలో చేర్చించి, హాస్పిటల్‌కు చేర్పించటానికి పూనుకున్నారు దారిలోనే ఆయన ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి అక్కడి దృశ్యం గురించి కంగారుగా చెప్పుకుంటూనే ఉన్నారు వెంటనే ఎవరో పోలీసులకు ఫోన్ చెయ్యటం, వాళ్లు రంగప్రవేశం చేయటం జరిగిపోయింది

కొందరు ఇటే పరిగెత్తాడంటూ చూపించారు వేట మొదలైంది సింహం ఊరవతల పార్కులోకెళ్లి ఓ మూలన కూర్చున్నాడు గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి అప్పుడా ప్రాంతం నిర్మానుష్యంగా ఉంది అప్పుడు గమనించాడు "వెంకూ'గాడేడి?" అనుకున్నాడు

కత్తి ఎక్కన పెట్టి వణుకుతున్న చేతుల్తో బ్యాగ్ తీశాడు దాన్నిండా నోట్ల కట్టలు పది ఇరవై ఏభై వందలు లెక్కపెట్టటం ప్రారంభించాడు పది నిముషాలయ్యాక అతని నోటి నుండి వెలువడిందో ధ్వని

"నలభైవేలు";

అప్పటికి తిరిగి స్పృహలోకొచ్చాడు అన్నీ బ్యాగ్‌లో చకచక సర్దేశాడు బ్యాగ్ జిప్ మూస్తుంటే శబ్దం అయింది

కంగారుగా తలెత్తాడు

పోలీసులు తన చుట్టూ వలయంలా ఏర్పడి దగ్గరకొస్తున్నారు

సింహం అలానే నిలబడి చూస్తున్నాడు వాడు కట్టుకున్న గాలిమేడలు ఒక్కసారిగా కూలిపోతున్నాయి ఓ నిండు ప్రాణాన్ని నడి బజార్లో బలిచేసి తెచ్చుకున్న డబ్బును తన కళ్ల ముందు వాళ్లు స్వాధీనం చేసుకుంటున్నారు

ఏ కత్తితో రాఘవయ్య కుటుంబం గుండెల్లో పొడిచాడో ఆ కత్తిని కూడా స్వాధీనం చేసుకున్నారు

ఇంటరాగేషన్‌లో తన ప్లాన్ మొత్తం వివరించి చెప్పాడు ఈ కార్యక్రమంలో భాగంగా ఉన్న 'వెంకూ' పేరు కూడా బయటకు వచ్చింది టీస్టాల్ ఓనర్ కూడా ఇద్దరున్నారని ధృవీకరించేసరికి 'వెంకూ'ను కూడా అరెస్ట్ చేయటం జరిగింది

* * *

ఈ వార్తను దినపత్రికల్లో మొదట క్లుప్తంగా మొదటి పేజీలోనే ప్రచురించారు మరుసటి రోజు అన్ని విశేషాల్తో ప్రచురించారు రాఘవయ్యగారి కుటుంబ వివరాలు, విలపిస్తున్న వారి భార్యా బిడ్డలు, సింహం ఫొటోలు వచ్చాయి ఆయన అంతిమ యాత్రలో ఎందరో పాల్గొన్నారు దేశంలో ఇలాంటి అరాచకాలు పెరగటం పట్ల అందరూ ఆందోళన వ్యక్తం చేశారు 'సింహం' లాంటి వారికి వెంటనే 'మరణశిక్ష' అమలు చేయాలని ఒకే

కంఠంతో ఘోషించారు.

అవన్నీ చదువుతుంటే నాకు తెలియకుండానే అంతరాంతరాల్లో బాధ, దుఃఖం కలిగాయి. సింహం దారుణమైన నేరం చేశాడు. ఓ మనిషి ప్రాణాన్ని బలి చేయటానికి సిద్ధమయ్యాడంటే ఎంత రాక్షసంగా మారిపోయాడో తెలుస్తూనే ఉంది మొదటిసారిగా నేను వాడ్ని అసహ్యించు కున్నాను. అమూల్యమైన మానవ ప్రాణాన్ని అంత చులకన చేయటం నేను భరించలేక పోయాను

రాఘవయ్య గారి కుటుంబం దిక్కులేనిదై పోయింది సింహం హత్య చేసింది ఒక్క రాఘవయ్య గారినే కాదు, ఆ కుటుంబంలో ప్రతీ ఒక్కరినీ కోర్టులో కేసు ఆరంభమైంది. అప్పటి నుండే సింహంలో పరివర్తన ఆరంభ మయిందను కుంటాను. వాడికి మరిన్ని చేదు అనుభవాలు అప్పటి నుండే తటస్థపడ్డాయి

సుబ్బిగాడూ, వాడిబాబు సింహం విషయమే పట్టించుకోలేదు వాడ్ని ఎప్పుడో వదిలేశాం. వాడితో మాకేం సంబంధం లేదంటూ 'చెప్పారు, అదలా ఉంచితే 'వెంకూ' తరఫున వాళ్ల కుటుంబం ఓ లాయర్‌ను నియమించింది కోర్టులో వెంకూ సాక్ష్యం చెబుతూ, సింహం తన మిత్రుడు మాత్రమేననీ, అంతకుమించి వాడితో తనకేం సంబంధం లేదంటూ చెప్పాడు ఆ రోజు తాను తన బంధువులింట్లో ఉన్నానని, తనను అరెస్ట్ చేసింది కూడా అక్కడేననీ, ఈ హత్యకూ, తనకూ ఎలాంటి సంబంధం లేదని చెప్పాడు 'వెంకూ'కు బలమైన ఎలిబీని వారు సృష్టించ గలిగారు

'సింహం' ఈ సాక్ష్యంతో చలించి పోయాడు నిజంగా హత్య చేసింది తానే అయినా, అందుకు మొదట నుండీ బాగస్వామ్యం ఇద్దరిదీ ప్రణాళిక వేయటంలోనూ, కత్తి కొనటంలోనూ, భవిష్యత్‌ను ఊహించుకోవటంలోనూ అలాంటిది శిక్షకు భయపడి ఇలా మారటం వాడికి అంతులేని జుగుప్స కలిగించింది

"ఉరి శిక్షపడ్డా నేను బాదపడేవాడ్ని కాదు కానీ వెంకూ మాటలే నన్ను గుండెల్లో పొడిచాయి అన్నాడు ఆ తర్వాత

సింహానికి శిక్ష పడుతుందని తెలిసి పోయింది కొందరు సుబ్బిగాడికి సలహా ఇచ్చారు

"తోటివాళ్లను చూసయినా నేర్చుకోండయ్యా వాళ్లు చూడు కుర్రాడికోసం ఎన్ని తిప్పలు పడుతున్నారో . ఈ రోజు ఎన్ని హత్యలు జరగటం లేదు ఎంత మంది మా రాజుల్లా తిరగటం లేదు. వాళ్లతో రాజీ చేసుకోండి ఎంతో కొంత ఖర్చుపెడితే వాడు బయటకొస్తాడు అందులో పెద్ద వింతేముంది అన్నారు

దానికి సుబ్బిగాడి సమాధానం ఏమిటంటే

"ఇంకా నయం సొంత తమ్ముడయితే మాత్రం తప్పు కాదంటామా? మా వంశం అలాంటిది కాదు తప్పుకు శిక్ష పడాల్సిందే ఇప్పుడు 'మేం వాడ్ని విడిపించి తీసుకొస్తే రేపిట్లాగే దేశం మీదపడి

## నర 'సింహం' కథ

జనాన్నంతా చంపుతుంటే అప్పుడేం చేయాలి. వాడు చేసే వెధవ పనులు సమర్థించుకోవటానికి ఇక్కడ గుట్టలేం లేవు'

అది మాత్రం నిజమే సుబ్బిగాడి దగ్గర గుట్టలు లేవు ఇప్పుడు వాడి మనసులో సింహానికి ఉరిశిక్ష వేస్తే హాయిగా మొత్తం సంపాదన అనుభవించ వచ్చునని కూడా ఉండొచ్చు. సుబ్బిగాడు నేరాల గురించి, తమ వంశం గురించి ఎంత మాట్లాడినా, రాఘవయ్య గారి కుటుంబానికి సహాయం చేసే విషయం గురించి ఊసేలేదు

సుబ్బిగాడి సంగతి తెలుసు కాబట్టి వాళ్లు మరో సలహా ఇచ్చారు

"కనీసం వాడి ఏజ్ సర్టిఫికెట్ అయినా ప్రొడ్యూస్ చేయండి. బాల నేరస్థుడిగా క్షమించమని కోర్టు




వారిని కోరుకుంటే కనీసం బోస్టన్ స్కూల్‌లో నయినా చదువుకుంటాడు

సుబ్బిగాడు ఈ విషయంలో కూడా ఏం మాట్లాడలేదు జైల్లోని సింహానికి ఈ విషయం తెలిసింది మధ్యవర్తుల ద్వారా కబురు పంపేడు

"నా అడ్డు తొలిగిపోయిందని బావిస్తున్నారేమో జైలు నుండి తిరిగొచ్చాక ఎవడ్నీ వదిలి పెట్టను నా బతుకే నాశనం అయ్యాక ఇంక నాకు లెక్కేమిటి.

ఈసారి భయపడ్డాడు సుబ్బిగాడు తన కిష్టం లేకపోయినా కొన్ని పనులు చేయక తప్పలేదు

తీర్పు వచ్చింది

వెంకూని నిర్దోషిగా భావించి విడుదల చేశారు.

సింహానికి జీవిత ఖైదు పడింది. బాల నేరస్థుడుగా పరిగణించి బోస్టన్ స్కూల్లో చదువుకోవటానికి అనుమతించారు

ఆ విధంగా సింహం జైలుగోడల వెనక్కి వెళ్లిపోయాడు

సింహం గురించి ఈ వివరాలన్నీ నేను తెలుసుకుంటూనే ఉన్నాను

ఓసారి 'పెరోల్' మీద బయటికొచ్చాడు అప్పుడే నన్ను కలుసుకుంటానికి వచ్చాడు

నిజంగా నా జీవితంలో మరపురాని రోజది వాడితో నాకున్న అనుబంధం మానసికపరమైనదే చాలా తక్కువ సందర్భాలలో మాత్రమే వాడితో మాట్లాడాను అయినా వాడునన్ను గుర్తుపెట్టుకున్నాడు నా ముద్ర ఏదో వాడిమీద పడుంటుంది

ఓ హంతకుడు నా దగ్గరకు రావటం అనే విషయం సభ్య ప్రపంచానికి అంత ప్రాముఖ్యమైన విషయం కాకపోవచ్చుగానీ నాకు మాత్రం అదో విశేషమే!

"రా" అంటూ లోపలకు ఆహ్వానించాను

"మీరు రమ్మంటారో, పొమ్మంటారోననే అనుమానంతో నే వచ్చాను" అన్నాడు సింహం

"అలా ఎందుకనుకున్నావ్?"

"ఇప్పుడు నేను హంతకుడ్ని కదా"

కొంచెంసేపు మానద్దుమ నిశ్శబ్దం

"నిన్ను గురించి నేను చాలా ఊహించుకున్నాను "

"నిజమే చిన్నప్పుడు నా నాటకం చూసి మీకు చెప్పిన మాటలు నాకింకా గుర్తున్నాయి చదువుకోవటానికి ఏమైనా చేయమని చెప్పిన విషయం కూడా గుర్తుంది అప్పట్లో చదువుకుంటానని ఎదురు తిరిగాను ఇంట్లో గొడవ అయిపోయింది ఆ తర్వాతే నా జీవితంలో మార్పులు మొదలైనాయి అఖరుకు నేను నాలుగువేల రూపాయలు దొంగతనంగా తెచ్చినప్పుడు కూడా మీరు నన్ను హెచ్చరించారు మీ ; మాటలు నేను వినలేదు నేను నిజంగా దుర్మార్గుడ్నే అన్నా" అన్నాడు వాడి కంఠం వణికింది

క్రమంగా అది ఏడుపుగా మారింది

వాడికి ఆత్మీయుల్ని చూసిన అనుభూతి కలిగి ఉండవచ్చు.

"ఊరుకో ఊరుకో" అన్నాను

"చూడు సింహం ఏ మనిషీ దుర్మార్గుడిగానో, గొప్పవాడిగానో పుట్టడు తర్వాత వాడు పెరిగే సమాజంలో పరిస్థితులబట్టి ఏదో రకంగా తయారవుతాడు ఆ సందర్భంలోనే వ్యక్తుల ప్రత్యేకతలుంటాయి నీకున్న అవకాశాలు చాలా తక్కువ అయినా నువ్వు ఉపయోగించుకోలేదు అఖరుకు ఓ హత్య చేయటానికి తయారయ్యావు అదెంతనేరమో, నువ్వెంత పతనమయ్యావో నువ్వు తెలుసుకోగలిగితే, పశ్చాత్తాపపడితే కొత్త జీవితంలోకి అడుగు పెట్టగలవు నీకో విషయం చెప్పాలి ప్రపంచంలో మహనీయులుగా పేర్కొనబడుతున్నవారు నీకంటే దారుణమైన పరిస్థితుల్లో జీవించినా దొంగతనాలూ, హత్యలూ చేయలేదు"

సింహం తలవంచుకున్నాడు.

"ఇప్పటికైనా మించిపోయిందిలేదు నువ్వు బాగా చదువుకో నువ్వు జైలు జీవితం నుండి బయటకు వచ్చేటప్పటికి నువ్వు మారిపోవాలి ప్రతిఒక్కరూ చిన్నవో, పెద్దవో నేరాలు చేస్తారు వాటని అంగీకరించటంలోనూ, సరిదిద్దుకోవటంలోనూ, గొప్పతనం ఉంది నువ్వు హత్య చేశావన్న రోజున మొదటిసారిగా నిన్ను అసహ్యించుకున్నాను దాన్ని పోగొట్టాల్సింది నువ్వే నువ్వు ఎక్కడ ఉన్నా ఓ విషయం గుర్తుపెట్టుకో నువ్వు మామూలు మనిషిని కాగలవనీ జీవితంలో నువ్వేదో సాధించగలవనీ ఆశించే వ్యక్తి ఒకడున్నాడని"

సింహం ప్రశాంతంగా వింటున్నాడు నా ప్రతి అక్షరం వాడు రికార్డ్ చేసుకుంటున్నాడని నాకు తెలుస్తూనే ఉంది. రాజీకి వాడ్ని పరిచయం చేశాను ఆమె కూడా వాడిపట్ల ఎంతో సానుభూతిని వ్యక్తం చేసింది ఆ రోజంతా మాతో సంతోషంగా గడిపాడు తాను నేరం చేయటం వెనక ఎలా పతనమైందీ

# నర 'సింహం' కథ

వివరంగా చెప్పుకొచ్చాడు 'వెంకూ విషయం వచ్చేసరికి అప్పుడు కూడా కదిలిపోయాడు

"అన్నా. అనుబంధాలు మోసం అనుకున్నాను. కానీ స్నేహంలో కూడా మోసం ఉంటుందనుకోలేదు. వెంకూగాడు చేసిన పనికి ఆవేశంలో ఎప్పటికైనా వాడ్ని చంపాలనుకున్నాను నాకిప్పుడు అంత ఆవేశంలేదు. మనుషుల గురించి తెలుసుకుంటున్నాను ఈసారి మాత్రం ఓ హామీ ఇవ్వాలనుకుంటున్నాను నువ్వన్నట్లు నా మీద అసహ్యం కలగకపోతే నేను ఆశ్చర్య పడేవాడ్ని ప్రేమకు షరతులు లేకపోవటం మంచిదికాదు నేను నీ ప్రతి మాటా గుర్తుపెట్టుకుంటున్నాను ఇంక నా గమ్యం చదువు నేను మారటం ఏదో రోజు మారిన మనిషిగా నువ్వు ఆశించిన విధంగా కనపడటానికి ప్రయత్నిస్తాను" అన్నాడు

వాడు మాట నిలుపుకున్నాడు!

ఈ రోజు పత్రికల్లో అనేక వార్తలు చూస్తున్నాం జైలు జీవితం వారిని మార్చకపోగా మరింత రాక్షసులుగా మారుస్తున్న సంఘటనలున్నాయి

అలాంటి దుర్భర పరిస్థితుల్ని తట్టుకొని 'సింహం' సమగ్రమైన వ్యక్తిగా రూపొందే దశకు పయనించటం వ్యక్తిగతంగా నాకు సంతోషం కలిగించటమేకాదు. గర్వకారణం కూడా!

★ ★ ★ ★ ★ ★

"డాడీ... ఎవరా అంకుల్" మా పెద్దబ్బాయి అడుగుతున్నాడు

ఈ ప్రపంచంలో పడ్డాను

సింహం ఇంకా ఆదమరిచి నిద్రపోతున్నాడు

"గొడవ చెయ్యకు పద" అన్నాను ప్రక్కకు తీసుకెళ్తూ

'ఆయన నీకు బాబాయవుతాడు"

"పేరేంటి డాడీ"

"సింహం" అన్నాడు

"సింహమా?" అన్నాడు అదోరకంగా మొఖంపెట్టి

"నరసింహం సింహం అంటారులే"

"ఒహో" అన్నాడు

"అంటే మనుషుల్లో సింహంలాంటి వాడన్నమాట జనాన్ని తింటాడు"

గుమ్మంలోంచి వినపడ్డాయా మాటలు

ఉలిక్కిపడి చూశాను

సింహం అక్కడ నిలబడి ఉన్నాడు

'ఆ మొఖంలో నిష్కల్మషమైన చిరునవ్వు తప్పించి మరేం లేదు

తమ మీద తాము విమర్శలు చేసుకునేస్థాయి అందరికీ రాదు

"రా బాబూ" అంటూ పిలిచాడు

మా వాడు దగ్గరకెళ్లాడు 'సింహం వాడ్ని ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నాడు

★ ★ ★ ★ ★

"నువ్వు నేనూహించిన మార్గంలోకి ప్రవేశించావ్ ఈ మార్పు నన్ను చాలా ఆనందపరిచింది

ఇప్పుడు నిన్ను చూసి నేను గర్వపడుతున్నాను సింహం రాఘవయ్యగారి కుటుంబానికి నీ వల్ల జరిగిన అన్యాయం కొంతవరకైనా పూడ్చటం నీ బాధ్యత అందుకు నువ్వు పూనుకోవటం బాగుంది నువ్వెప్పుడు వచ్చినా మేం స్వాగతం చెబుతాం అన్నాను వెళ్లేటప్పుడు

నీళ్లునిండిన కళ్లతో వీడ్కోలు చెప్పాడు నేనూ, రాజీ పిల్లలు చేతులూపుతుండగా సింహం విడవలేక ముందుకెళ్లాడు.

సింహాన్ని చూస్తుంటే మరోసారి అనిపించింది తిరిగి వాడేదో సెన్సేషన్ క్రియేట్ చేస్తాడు! అయితే ఈ సారి బ్యాడ్ సెన్సేషన్ మాత్రం కాదు

అంతవరకు నేను హామీ ఇవ్వగలను!'

(అయిపోయింది)

## పన్నెండుమంది అశ్వారూఢుల ప్రపంచయాత్ర

12 మంది అశ్వారూఢులు ప్రపంచ పర్యటన జరపనున్నారు. సోవియెట్ ఉత్తరాదిన గల ద్వినానదీ తీరాన ఆరంభమయ్యే యీ పర్యటన మూడేళ్లపాటు కొనసాగుతుంది. ఈ యాత్రీకులు యూరపు, ఆసియా, అమెరికా, ఆఫ్రికాల గుండా పయనించి 1993లో తాము బయలుదేరిన చోటికి తిరిగి చేరుకుంటారు. తమ పర్యటన సందర్భంగా వారు సోవియెట్ దేశమందలి వివిధ ప్రాంతాల వాతావరణ పరిస్థితులు, జీవ్యావరణ మండల తీరుతెన్నులు, మూలపడిన స్మారక చిహ్నాలు, చర్చిలు, పాడుపడ్డ గ్రామాలు, అత్యంత వైవిధ్యయుత పరిస్థితులలో గుర్రాల ప్రవర్తనా సరళి, వగైరా అంశాలపై వారు అధ్యయనాలు జరుపుతారు. ఈ పర్యటనను సోవియెట్ భూగోళ శాస్త్ర అధ్యయనాల సంస్థ మరికొన్ని పరిశోధనాలయాలు, పరిశ్రమల్లు కలిసి ఏర్పాటు చేశాయి.

ఈ పర్యటనలో పాల్గొనే 24 గుర్రాలు శీతాకాల విశ్రాంతి సమయాల్లో గుర్రప్పందేలలో పాల్గొంటాయి. ఇందువల్ల లభించే ఆదాయంతో వాటి కవసరమైన మేతను కొనుగోలు చేస్తారు. ఈ సంవత్సరం హిమపాతం ఆరంభమయ్యేలోగా వీరు సోవియెట్ ఉత్తర అమెరికా ప్రాంతాలను పూర్తి చేయాలని ఉద్దేశిస్తున్నారు. వీరు తమ యాత్రనంతటిని పూర్తి నిడివి టి. వి. చిత్రంగా తీస్తారు. 1991 మేలో మంచు కరిగాక వీరి యాత్ర ఆగ్నేయ దిశగా సాగుతుంది.